COMMUNIST PARTY OF INDIA (MARXIST)
ANDHRA PRADESH COMMITTEE
H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ప్రసారార్థం : విజయవాడ,

తేది : 15 ఏప్రిల్, 2022.

## పోరస్ ఫ్యాక్టరీని జనావాసాలకు దూరంగా తరలించాలి
## యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలి
## - సిపిఐ(యం) డిమాండ్

ఆరుగురు మరణానికి 13 మంది తీవ్రంగా గాయపడటానికి కారణమైన పోరస్ యాజమాన్యాన్ని తక్షణం అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కార్యదర్శివర్గం డిమాండ్ చేసింది. ఈ రోజు రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశం మృతులకు సంతాపం ప్రకటించింది. ప్రమాదానికి కారణాలను పరిశీలించి మరోసారి ఇలాంటి ఘటనలు జరగకుండా నివారించడానికి ఉన్నత స్థాయి విచారణ కమిటీని నియమించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది.

అక్కిరెడ్డి గూడెంలో ఉన్న ఫ్యాక్టరీని శాశ్వతంగా మూసివేసి జనావాసాలకు దూరంగా భద్రతా చర్యలు తీసుకుని తరలించాలని డిమాండ్ చేస్తున్నది. 2 సంవత్సరాల క్రితం విశాఖలోని ఎల్‌జి పాలిమర్స్‌లో జరిగిన భారీ ప్రమాదం మరవకముందే మరలా తిరిగి ఇలాంటి ఘటనలు పదేపదే జరగటం రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని తెలియజేస్తున్నది. కెమికల్ ఫ్యాక్టరీలను చట్ట ప్రకారం రెగ్యులర్‌గా సేఫ్టీ ఆడిట్ చేయాల్సి ఉండగా నూతన కార్మిక కోడ్‌ల వల్ల ఎలాంటి ఇన్స్పెక్షన్ గానీ, ఆడిటింగ్ గానీ జరగటం లేదు. కార్మిక ప్రయోజనాలకు విఘాతం కలిగిస్తున్న లేబర్‌కోడ్‌ల రద్దుకు కార్మికవర్గం పోరాడాలని సమావేశం విజ్ఞప్తి చేసింది. యాజమాన్యాలు ఎలాంటి భద్రతా చర్యలు పాటించకుండా నిర్లక్ష్యం చేస్తున్న కారణంగా కార్మికుల ప్రాణాలు బలైపోతున్నాయి. ఇప్పటికైనా రాష్ట్రంలోని అన్ని రసాయనిక ఫ్యాక్టరీలలో సేఫ్టీ ఆడిట్ చేయాలని సిపిఎం డిమాండ్ చేస్తున్నది. సేఫ్టీ ఆడిట్ ఫార్మా కంపెనీల్లో జరగకపోవడానికి రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలి. రాష్ట్ర ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియో ప్రకటించి చేతులు దులుపుకోవడం సరైనది కాదు. ప్రమాదాలు నివారించే శాశ్వత పరిష్కారాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వాలి. చనిపోయిన వారి కుటుంబాలకు సిపిఐ(యం) పార్టీ సానుభూతిని తెలియజేస్తున్నది. వారిని ఆదుకోవడానికి చనిపోయిన వారి కుటుంబాలకు కోటి రూపాయలు, గాయపడిన వారికి 25 లక్షలు చొప్పున సహాయం అందించాలని సిపిఐ(యం) డిమాండ్ చేస్తున్నది.

(వి.శ్రీనివాసరావు)
రాష్ట్ర కార్యదర్శి